ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
శుక్రవారం | 28 నవంబరు , 2025 | పేజీలు : 04

## క్రీడలతో స్నేహబంధాలు





**ప్రజాపక్షం/ కోదాడ:** క్రీడలతో వివిధ ప్రాంత క్రీడాకారులతో స్నేహబంధాలు పెంపొందుతాయని మంగళగిరి ప్రొవెన్షియల్, క్రీడల కన్వీనర్ ఉడుముల శౌరీ అన్నారు. గురువారం పట్టణ సిసి రెడ్డి విద్యానిలయంలో 19వ జాతీయ స్థాయి సి.ఎస్.ఏ క్రీడాపోటీలు ఆమె ప్రారంభించి మాట్లాడారు. తెలంగాణ ఆంధ్ర, కర్ణాటక, తమిళనాడు రాష్ట్ర సి.ఎస్.ఏకు చెందిన పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన వివిధ క్రీడలు హోరా, హోరీగా సాగాయి. విద్యార్థులు తమ అద్భుత క్రీడ ప్రదర్శనతో ఆలరించారు. క్రీడా పోటీలను తిలకించేందుక పట్టణ ప్రజలు భారీగా తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆన్ జ్యోతి, వ్యాయమ ఉపాధ్యాయులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# నిష్పాక్షికంగా ఎన్నికల విధులు

జిల్లా ఎన్నికల ప్రత్యేక అధికారి కొర్రా లక్ష్మి

రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు నిబంధనలను పాటించాలి

నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**ప్రజాపక్షం/నార్కట్ పల్లి:** స్థానిక సంస్థల ఎన్నికల విధులను అభ్యర్థుల పట్ల నిష్పక్షపాతంగా, పారదర్శకంగా అధికారులు ఎన్నికల విధులను నిర్వహించాలని సాధారణ పరిశీలకురాలుగా నల్గొండ జిల్లాకు నియమితులైన రాష్ట్ర వేర్ హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ కొర్రా లక్ష్మి సూచించారు. గురువారం గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా ఆమె మండలంలో మొదటి విడత నామినేషన్ల స్వీకరిస్తున్న నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠితో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. కేంద్రంలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్‌ను పరిశీలిస్తూ నామినేషన్లు వేసేందుకు వచ్చిన అభ్యర్థులకు ఇస్తున్న సూచనలు,సలహాలు,ఇతర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ నామినేషన్ల స్వీకరణ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు నియమ నిబంధనలను పాటించాలన్నారు. స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, ఆర్‌డిఓ వై .అశోక్ రెడ్డి జిల్లా అబ్జర్వర్ల నోడల్ అధికారి ఉన్నారు.

### నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ

**ప్రజాపక్షం/చిట్యాల:** గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా మొదటి విడత నామినేషన్లు స్వీకరించే నామినేషన్ కేంద్రాలను గ్రామపంచా యతీ ఎన్నికల జిల్లా సాధారణ పరిశీలకు రాలు రాష్ట్ర వేర్ హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ కొర్ర లక్ష్మి గురువారం ఆకస్మి కంగా తనిఖీ చేశారు. ముందుగా ఆమె నల్గొండ కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ని కలిసి జిల్లా కలెక్టర్ తో పాటు ,స్థానిక సంస్థల ఇన్చార్జి అదనపు కలెక్టర్ నారాయణ అమిత్ లతో కలిసి చిట్యాల మం డలం,వెలిమినేడు గ్రామపంచా యతీ కార్యాలయంలో వెలిమి నేడు క్లస్టర్‌కు సంబంధించి ఏర్పాటుచేసిన నామినేషన్ కేంద్రాన్ని తనిఖీ చేశారు. అనంతరం నామినేషన్ల స్వీకరించే ఆర్ఓ గదిని, మెటీరియల్ ను, ఇతర ఏర్పాట్లను పరిశీలించి నామినేషన్ల స్వీకరణ సందర్భంగా అనుసరిస్తున్న ప్రక్రియను అడిగి తెలుసుకుని ఏర్పాట్ల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్,నల్గొండ ఆర్‌డిఓ వై. అశోక్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య ఉన్నారు.



## స్థానిక ఎన్నికలకు సిద్ధం కావాలి

మునుగోడు మాజీ ఎమ్మెల్యే యాదగిరిరావు పిలుపు

**ప్రజాపక్షం/చింతపల్లి :** స్థానిక ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని మునుగోడు మాజీ ఎమ్మెల్యే యాదగిరిరావు పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో నిర్వహించిన మండల కౌన్సిల్ సమావేశానికి యాదగిరిరావు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా యాదగిరిరావు మాట్లాడుతూ గ్రామపంచాయతీ స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ తరుపున ప్రతి గ్రామాన సర్పంచి, వార్డ్ మెంబర్లకు నామినేషన్లు వేసి పోటీ చేయాలని అన్నారు. ప్రభుత్వాలు ప్రజల పట్ల అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలని అన్నారు. ప్రతి గ్రామంలో ఎర్రజెండా అభ్యర్థుల గెలుపు కోసం పార్టీ శ్రేణులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పోలే వెంకటయ్య, మండల సహాయ కార్యదర్శి ఉజ్జిని అంజల్‌రావు, మండల కార్యవర్గ సభ్యులు పల్లపు లక్ష్మ య్య, వేముల బుచ్చయ్య, మల్లోజు శేఖరాచారి, షేక్ శంశోద్దీన్, మండల కౌన్సిల్ సభ్యులు లక్ష్మ య్య, వెంకటయ్య, నరసింహ, వెంకటయ్య, సైదులు, రాములు, శ్రీశైలం, వీరయ్య, సైదులు, జితేంద్ర, రామకృష్ణ, వెంకటేష్, యాదయ్య, వెంకటయ్య, నరసింహ, వెంకటయ్య, సత్తయ్య, లక్ష్మ య్య, పరశురాములు, రామాచారి, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలు శాంతియుతంగా జరపాలి

జనరల్ పరిశీలకులు రవి



**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** పంచాయితీ ఎన్నికలు నిష్పక్షపాతంగా, శాంతియుత వాతావరణంలో జరుపాలని జనరల్ పరిశీలకులు రవి అన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్‌లోని కలెక్టర్ విసి ఛాం బర్‌లో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, జిల్లా ఎస్పి కె నరసింహ తో కలిసి ఆయన గ్రామ పంచాయితీ ఎన్నికల నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఓటర్లకు అవగాహన కల్పించి తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకొని ప్రశాంతంగా పోలింగ్ ప్రక్రియలో పాల్గొనేలా చూడాలన్నారు. ఓటర్ స్లిప్స్ పంపిణీలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా పారదర్శకంగా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికలపై వచ్చిన ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో నిజ నిర్ధారణ చేసిన తర్వాతనే చర్యలు తీసుకోవాలని సూచించారు. ఉద్యోగులు ఎన్నికల్లో అభ్యర్థులకు మద్దతు తెలిపినా, ప్రచారంలో పాల్గొన్నా ఎన్నికల కమిషన్ ఆట్టి వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ మాట్లాడుతూ మొదటి విడతలో సూర్యాపేట, ఆత్మకూర్(ఎస్), తుంగతుర్తి, తిరుమలగిరి, మద్దిరాల, నాగారం, నూతనకల్, జాజిరెడ్డిగూడెం మండలాలలోని 159 గ్రామ పంచాయితీలకు, 1442 వా ర్డులకు ఎన్నికలు జరగనున్నాయన్నారు. రెండవ విడతలో చివ్వెంల, పెన్‌పహాడ్, కోదాడ, మునగాల, అనంతగిరి, నడిగూడెం, మోతె, చిలుకూరు మండలాలలోని 181 గ్రామ పంచాయితీలకు, 1628 వార్డులకు అలాగే మూడవ విడత హుజూర్‌నగర్, మఠంపల్లి, మేళ్ళచెర్వు, చింతలపాలెం, పాలకీడు, నేరేడుచర్ల, గరిడేపల్లి మండలాల్లోని 146 గ్రామ పంచాయితీలకు, 1318 వార్డులకు ఎన్నికలు జరుగుతున్నాయని మొత్తం ఓటర్లు 6,94,815 మంది ఉన్నట్లు వివరించారు. నామినేషన్ స్వీకరణ కేంద్రాలు మొదటి విడతలో 44, రెండవ విడతలో 49, మూడవ విడతలో 38 ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సమస్యాత్మక ప్రాంతాలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేశామని అభ్యర్థుల ఖర్చులు లెక్కించుటకు 23 ఫ్లయింగ్ స్క్వాడ్లు, 4 స్టాటిక్ టీమ్‌లు నిరంతరం పర్యవేక్షణ చేస్తాయన్నారు.

జిల్లా ఎస్పి కె నరసింహ మాట్లాడుతూ పోలింగ్ ప్రక్రియ సాఫీగా సాగేందుకు పోలీస్ శాఖ నామినేషన్ కేంద్రాల వద్ద, పోలింగ్ కేంద్రాలలో భద్రత కొరకు బలగాలను ఏర్పాటు చేశామన్నారు. సోషల్ మీడియాలో రాజకీయ ప్రచారం, అసత్య ప్రచారం, ద్వేషపూరిత పోస్టులు, ఓటర్లను ప్రభావితం చేసే సందేశాలు, ఉద్రిక్తతలను రేకెత్తించే వ్యాఖ్యలు కఠినంగా నిషేధించబడిందని జాగ్రత్తగా పర్యవేక్షించాలని సూచించారు. ఎన్నికల సంబంధిత ఫిర్యాదులు, సూచనలు స్వీకరించి చర్యలు తీసుకోవడానికి ప్రత్యేక గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయబడిందని ఎన్నికల నియమావళి ఉల్లంఘనలు వంటి అంశాలపై వెంటనే 6281492368 కు ఫిర్యాదు చేయవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు. అర్వపల్లి గ్రామ పంచాయితీ కార్యాలయంలో అర్వపల్లి, కాసరాబాద్ గ్రామ సర్పంచ్‌లకు, వార్డు సభ్యుల ఎన్నిక నిమిత్తం ఏర్పాటు చేసిన నామినేషన్ స్వీకరణ కేంద్రాన్ని పరిశీలించారు. రిటర్నింగ్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ కె సీతారామారావు, డిఎస్‌పి రవీందర్ రెడ్డి, జడ్‌పి సిఈఓ వివి అప్పారావు, డిపిఓ యాదగిరి, డిఎల్‌పిఓలు నారాయణరెడ్డి, పార్థసారధి, నోడల్ అధికారులు హాజరైనారు.

## మొదటి రోజు నామినేషన్లు ప్రశాంతం



**ప్రజాపక్షం/నల్లగొండ:** గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా మొదటి విడత ఎన్నికలు జరిగే నల్లగొండ,చండూరు డివిజన్లలో మొదటి రోజు నామినేషన్లు ప్రశాంతంగా ముగిసినట్లు స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్ తెలిపారు.గురువారం ఆయన గ్రామపంచాయతీ ఎన్నికలను పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సమాచార శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మీడియా కేంద్రం,ఎమ్ సి ఎం సి కేంద్రాలను రెవెన్యూ అదనపు కలెక్టర్ జె .శ్రీనివాస్ తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో ఆయన మాట్లాడుతూ మొదటి విడత నల్లగొండ, చండూరు డివిజన్లోని 14 మండలాలలో 318 గ్రామపంచాయతీలకు సంబంధించి నామినేషన్లను స్వీకరించడం జరిగిందని తెలిపారు.రెండవ విడతన 10 మండలాలలోని 252 గ్రామపంచాయతీలకు ఈ నెల 30 న,మూడవ విడత 9 మండలాల్లో 269 గ్రామపంచాయతీలకు డిసెంబర్ 3న నామినేషన్లను స్వీకరించనున్నట్లు వెల్లడించారు. జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు 285 రూట్లు,177 మంది జోనల్ అధికారులను నియమించడం జరిగిందని, అలాగే పోలింగ్ సిబ్బందిని, అవసరమైన వాహనాలు, బ్యాలెట్ పేపర్లు ,అన్ని రకాల సామాగ్రిని సిద్ధం చేసినట్లు వెల్లడించారు.రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామ పంచాయితీ ఎన్నికల సక్రమ నిర్వహణకు అన్ని అంశాలకు నోడల్ అధికారులను నియమించడం జరిగిందన్నారు. సమాచార శాఖ సహాయ సంచాలకులు యు.వెంకటేశ్వర్లు,కలెక్టర్ కార్యాలయ ఏఓ మోతిలాల్, ఏ పి ఆర్ ఓ భీమేష్,ఎస్ ఏ. శ్రీనివాసులు,ఆర్‌ఐ యాదయ్య తదితరులు ఉన్నారు.



## రాజ్యాంగం ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాది

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** రాజ్యాంగం ప్రజాస్వామ్య వ్యవస్థకు బలమైన పునాది అని సామాజిక వేత్త, వైద్యులు జాడి రాజు అన్నారు. రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీలో గెలుపొందిన విజేతలకు ఆయన భారత రాజ్యాంగ మేలు ప్రతులను అందచేసి మాట్లాడారు. భారత రాజ్యాంగం చట్టాల సమాహారం కాకుండా స్వాతంత్ర్యం కోసం పోరాడిన వీరుల కలలు, త్యాగతాలు, సంకల్పాలను ప్రతిబింబించే మహత్తర గ్రంథం అన్నారు. యువత ఆదర్శాలను, విలువలను పెంపొందించుకోవాలని, బాధ్యతాయుతంగా మెలిగి మంచి పౌరులుగా ఎదగాలని కోరారు. ప్రిన్సిపాల్ రేపాల శ్రీనివాస్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఫోటో జర్నలిస్టు నాగేశ్వర్‌రావుకు సన్మానం



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మిర్యాలగూడ పట్టణానికి చెందిన ఫోటో పత్రిక ఎడిటర్ పుట్ల నాగేశ్వర్‌రావును మిర్యాలగూడ జర్నలిస్టులు ఘనంగా సన్మానించారు. కాగా నాగేశ్వర్‌రావు ఇటీవల జాతీయస్థాయిలో ఉత్తమ ఫోటో జర్నలిస్టుగా అవార్డు స్వీకరించగా మిర్యాలగూడ జర్నలిస్టులు పూలమాలతో శాలువాతో ఘనంగా సన్మానించారు. నాగేశ్వర్‌రావు భవిష్యత్తులో మరిన్ని అవార్డులు స్వీకరించాలని అవార్డును ఆదర్శంగా తీసుకోని మరింత ఉత్సాహంతో పనిచేసి పత్రికా రంగానికి మంచి పేరు తీసుకురావాలని జర్నలిస్టులు ఆకాంక్షించారు. సీనియర్ జర్నలిస్టులు ఖాజా హమీదొద్దిన్, మహమ్మద్ అస్లాం, అయూబ్, అశోక్, నాగాచారి, నరేందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## ప్రలోభాలకు గురికావొద్దు

**ప్రజాపక్షం/అర్వపల్లి :** సర్పంచ్ సంబంధించిన ఎన్నికల నియమావళి అమలులో భాగంగా మండల పరిధి కుంచమర్తి గ్రామంలో అర్వపల్లి పోలీసులు, జిల్లా పోలీసు కళాబృందం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎన్నికల నియమావళి, ఎన్నికల ప్రాముఖ్యతను గురించి ప్రజలకు అర్థమయ్యేలా పోలీసు కళాబృందం కళాకారులు ఆటపాట సాంస్కృతిక కార్యక్రమాలతో చైతన్యపరిచారు. ఈ సందర్భంగా అర్వపల్లి ఎస్ఐ సైదులు మాట్లాడుతూ ప్రజలు ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమవాళికి లోబడి నడుచుకోవాలని, ఎన్నికల సమయంలో తగాదాలు పెట్టుకుంటే భవిష్యత్తులో సమస్యలు వస్తాయని వివరించారు. గ్రామాల ఎన్నికల విషయంలో మంచి చరిత్రను కలిగి ఉండాలని సూచించారు. ప్రలోభాలకు గురికావద్దన్నారు. ఇతర వ్యక్తుల పట్ల అనుచిత వ్యాఖ్యలు గాని అనుచిత పోస్టులుగాని చేయవద్దని కోరారు.



## ఘనంగా ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ



**ప్రజాపక్షం/నార్కట్‌పల్లి:** మండల కేంద్రంలో గురిజ అశోక్ నిర్మాణం చేసిన శ్రీరేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయంలో శ్రీకాళ భైరవ శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ ఆలయ వ్యవస్థాపకులు గురిజ అశోక్ స్వామి ఆలయ ప్రధాన అర్చకులు బ్రహ్మ శ్రీ ఉత్తరపల్లి నరసింహచార్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గురువారం జరిపిన ఈ కార్య క్రమం లో శతాబ్దిక ప్రతిష్టి చార్యులు సిద్దాంతి బ్రహ్మ శ్రీ బేతోజు సత్యనారాయణ శాస్త్ర, అర్చకులు శశిధర్,దీక్షుకులు చోల్లేటి పవణ్ కుమార శర్మ ముందుగా అఖండ దీపారాధన దీక్ష కంకణగణపతి పూజ పుణ్యాహవాచనం నవగ్రహా మండప పూజ ప్రధాన కలశ స్థాపన మూల విగ్రహాల అభిషేకం నూతన పట్టు వస్త్రలు హోమం శ్రీకాళ బైరవ శ్రీ ఆంజనేయస్వామి ప్రతిష్ఠ ఘనంగా నిర్వహించారు.తరువాత పూర్ణహూతి తీర్థ ప్రసాదాలు పంపిణీ మధ్యానం1231 నిమిషాలకు అయ్యప్ప స్వామి ఆంజనేయ స్వామిలకు,భక్తులకు అన్నప్రసాద దానం ఘనంగా నిర్వహించారు.కాళభైరవ ఆంజనేయ స్వామి విగ్రహాదాత హైద్రాబాద్ వాస్థవ్యాలునరహరి సురేష్ సంతోషి లు ప్రతిష్టకార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో గురిజ రామచంద్రుడు అండాలు,దండంపల్లి మధు శైలజ,గురిజక్రాంతి సంధ్య,గురిజ రాములు రాజేశ్వరి,బండారు లక్ష్మి,బండారు గణేష్,సందీష్, సైదులు,ఉపేందర్ చారి,అరవింద్ చారి,గురిజ వీర స్వామి,సంతోష్, నాగరాజు,నడింపల్లి శ్రవణ్,అయ్యప్పస్వా ములు,ఆంజనేయ స్వాములు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మాడ్గులపల్లిలో గులాబి జెండా ఎగురవేయాలి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మాడ్గులపల్లి మండలంలోని 13గ్రామపంచాయతీల్లో గులాబి జెండా ఎగురవేయాలని మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. గురువారం పట్టణంలోని రెడ్డికాలనీలోగల బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా మాడ్గులపల్లి మండల బీఆర్ఎస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించగా ఆయన పాల్గొని మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి చెందిన గ్రామపంచాయతీలు రెండు సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో అస్తవ్యస్తమయ్యాయని అన్నారు. ఎన్నికల సమయంలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రజలకు అనేక హామీలు ఇచ్చి వాటిని అమలు చేయడంలో విఫలమయ్యారని అన్నారు. తన పదవిని కాపాడుకునేందుకు రేవంత రెడ్డి ఇప్పటివరకు దాదాపు 56 సార్లు ఢిల్లీకి వెళ్లారన్నారు. ఈ చేతకాని ప్రభుత్వానికి గ్రామపంచాయతీ ఎన్నికల్లో గట్టిగా బుద్ధి చెప్పి బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పాలుట్ల బాబయ్య, ఎండి.మోసిన్‌అలీ, మిర్యాల మధుసూదన్, జెర్రిపోతుల రాములుగౌడ్, కర్ర ఇంద్రారెడ్డి, మారుతి వెంకట్‌రెడ్డి, కూరెళ్ల వెంకటాచారి, అలుగుబెల్లి గోవింద్ రెడ్డి, పద్మ, సుధాకర్‌నాయక్ పాల్గొన్నారు.

## బాల్య వివాహాలను అరికట్టాలి



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** బాల్య వివాహాలను అరికట్టాలని అదనపు ఎస్‌పి రవీందర్ రెడ్డి అన్నారు. బాల్యవివాహాల నిరోధం కోసం ఏర్పాటు చేసిన 100 రోజుల ప్రణాళికలో భాగంగా బాల్య వివాహాల వ్యతిరేక దినోత్సవం పురుస్కరించుకొని గురువారం పోలీస్ బరోసా సెంటర్ నందు బాలల హక్కులను కాపాడడం, బాల్య వివాహాలను అరికట్టంపై పోలీసు సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 100 రోజుల ప్రణాళికను పకడ్బందీగా అమలు చేస్తామని, బాలల హక్కులకు పాటుపడుతామన్నారు. బాలలపై లైంగిక వేధింపులు జరగకుండా, బాల్య వివాహాలకు గురికాకుండా రక్షిస్తామని స్పష్టం చేశారు. ఆడపిల్లల పట్ల వివక్షతను నిర్మూలించడానికి కృషి చేస్తామని తెలిపారు. బాలల హక్కుల రక్షణ, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, బాల్య వివాహాల నిర్మూలన కోసమై జిల్లా వ్యాప్తంగా పోలీస్ సిబ్బంది ప్రతిజ్ఞ చేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో డిసిఆర్‌బి డిఎస్‌పి రవి, ఇన్‌స్పెక్టర్ హరిబాబు, షీ టీం పోలీస్ సిబ్బంది, బరోసా సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ



**ప్రజాపక్షం/నార్కట్ పల్లి:** తెలంగాణ ప్రభుత్వం ఆదేశాలతో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ హడావుడిగా మొదలైంది. ఈ సందర్భంగా గురువారం మొదటి రోజు పోటీ చేసే అభ్యర్థుల నుండి నామినేషన్ల స్వీకరణ సాదాసీదాగా జరిగింది. నామినేషన్ల స్వీకరణ కేంద్రం వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా,ఎన్నికల నిబంధనలను ఉల్లంగించకుండా శాంతిభద్రత దృష్ట్యా స్థానిక ఎస్ఐ క్రాంతి కుమార్ సమక్షంలో అన్ని ఏర్పాట్లు తీసుకున్నట్లు ఎంపీడీవో ఉమేష్ కుమార్ తెలిపారు. మొదటిరోజు మండలంలోని 29 గ్రామపంచాయతీలలో సర్పంచ్ పోటీ స్థానంలో 47 దరఖాస్తులు,వార్డ్ మెంబెర్ల లో 43 దరఖాస్తులు వచ్చాయని ఎన్నికల అధికారి, ఎంపీడీఓ ఉమేష్ కుమార్ తెలిపారు.



## నామినేషన్లకు పటిష్ఠ బందోబస్తు

**ప్రజాపక్షం/సూర్యాపేట (సూర్యాపేట రూరల్) :** మొదటి విడత సర్పంచ్ ఎన్నికల నామినేషన్ల సందర్భంగా యర్కారం, బాలెంల, రామచంద్రాపురం, పిన్నాయిపాలెం, కేసారం, ఇమాంపేట, ఎండ్లపల్లి గ్రామాలలో సర్పంచ్ ఎన్నికల అభ్యర్థుల నామినేషన్ కేంద్రాల వద్ద పోలీస్ పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. నామినేషన్ ప్రక్రియను గురువారం సూర్యాపేట రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్, సూర్యాపేట రూరల్ ఎస్ఐ బాలు నాయక్ పరిశీలించి పోలీసు సిబ్బందికి సూచనలు, సలహాలు అందించారు. 100 మీటర్ల పరిధి నిబంధనలను అమలు చేయాలని నామినేషన్ కేంద్రాల్లోకి అనుమతి లేకుండా వ్యక్తులను పంపవద్దన్నారు. నామినేషన్ కేంద్ర అధికారి నిర్ణయాలను అమలు చేయాలని సూచించారు. అనంతరం ఆయా గ్రామాల్లో ప్రజలతో మాట్లాడి ఎన్నికల నియమావళి గురించి అవగాహన కల్పించారు.

## సీఎం రేవంత్‌రెడ్డి రాజీనామా చేయాలి




**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** తెలంగాణ రాష్ట్రంలో బీసీలను నమ్మించి మోసం చేసిన సీఎం రేవంత్‌రెడ్డి వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను నమ్మించి గొంతు కోయడాన్ని నిరసిస్తూ గురువారం పట్టణంలోని రాజీవ్‌చౌక్ వద్ద నిరసన తెలిపి ఆయన మాట్లాడారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేసిన తరువాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని చెప్పి మోసం చేసి ఎన్నికలు నిర్వహించడమేంటని ప్రశ్నించారు. సీఎం స్థాయిలో ఉన్న వ్యక్తి ఇలా మాటను తప్పడం మంచి పద్ధతి కాదన్నారు. బీసీలను అణచివేయాలని చూస్తే బీసీలు ఐక్యమై తగిన గుణపాఠం చెప్తామన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలను తక్షణమే నిలిపివేసి చట్టబద్ధంగా బీసీలకు రావాల్సిన 42శాతం రిజర్వేషన్లు కల్పించిన తరువాతనే ఎన్నికలు నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం నాయకుడు పగి జీడయ్య యాదవ్, జక్కా నాగేశ్వర్‌రావు, కొంరపిడిత సురేష్, ఉపేందర్, వెంకటేష్, నారాయణ, ప్రసాద్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## 30న ఛలో హైద్రాబాద్

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** సర్పంచ్ ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్లు తగ్గించడాన్ని నిరసిస్తూ ఈనెల 30న తలపెట్టిన ఛలో హైద్రాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ కోరారు. గురువారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద బీసీ రాజకీయ యుద్ధభేరి సభకు సంబంధించిన గోడపత్రికను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. బీసీలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 42శాతం రిజర్వేషన్ దేవుడెరుగు గాని కనీసం గతంలో ఉన్న రిజర్వేషన్లు చాలా తగ్గాయని అన్నారు. 42శాతం రిజర్వేషన్లు అమలు చేసి ఉంటే 5300 సర్పంచ్ స్థానాలు బీసీలకు దక్కేవని, 17శాతం రిజర్వేషన్‌తో 2176 సర్పంచ్ స్తానాలు మాత్రమే కేటాయించారని అన్నారు. బీసీ జేఏసీ ఉద్యమాన్ని గల్లీ నుంచి ఢిల్లీ వరకు తీవ్రతరం చేస్తామని అందులో భాగంగతానే ఈనెల 30 ఛలో హైద్రాబాద్ పేరుతో ఇందిరాపార్క్ వద్ద బీసీల రాజకీయ యుద్ధభేరి సభను నిర్వహిస్తామని తెలిపారు.





## స్టేజ్-2 ఆఫీసర్లకు శిక్షణ

**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలోని స్థానిక హైస్కూల్ నందు గురువారం స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా స్టేజ్2 ఆఫీసర్లకు 22 మందికి శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపిడిఓ చండీ రాణి మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఎన్నికలను సజావుగా సాగే విధంగా ఎన్నికల నిర్వహణకు సంబంధించిన శిక్షణను అందించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల సమయంలో సమయ పాటించే విధంగా, ఓటర్లకు ఏ విధంగా ఓటు వినియోగించేకోవాలనేది తెలపాల అన్నారు. మధ్యాహ్నం ఒంటి గంటకు పోలింగ్ ముగిసి తర్వాత నిర్వహించే ఓట్ల లెక్కింపు ప్రక్రియ, ఉప సర్పంచ్ ఎన్నిక ప్రక్రియ ఏవిధంగా నిర్వహించాలనే దానిపై శిక్షణ తరగతులను నిర్వహించినట్లు తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జంపాల రాజు, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## అంతయ్య మృతి బాధాకరం



**ప్రజాపక్షం/దేవరకొండ;** దేవరకొండ మండలం తూర్పుపల్లి గ్రామానికి చెందిన బొడ్డుపల్లి చిన్న అంతయ్య మృతి బాధాకరం అని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎంఎల్ఏ రవీంద్రకుమార్ అన్నారు. గురువారం తూర్పుపల్లి గ్రామంలో అంతయ్య పార్థివ దేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అంతయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట మాజీ వైస్ ఎంపిపి సుభాష్‌గౌడ్, మాజీ పిఏసిఎస్ చైర్మన్ ప్రభాకర్‌రావు, రేణుగౌడ్, ప్రకాష్‌రావు, గోపాల్ తదితరులు ఉన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ



**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం అనంతారం గ్రామానికి చెందిన మారబోయిన వెంకటయ్య భార్య వరమ్మ అనారోగ్యంతో ఇటీవల మరణించడంతో గురువారం మాజీ సర్పంచ్ తుమ్మ డెన్నిస్, మాజీ వార్డు సభ్యులు కుమ్మరి కుంట్ల స్వామి, నూనెమొంతల యాదయ్యలు వరమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు రమేష్, బాలరాజ్, బిక్షపతి, లక్ష్మ య్య పాల్గొన్నారు.

## మతోన్మాద బిజెపిని ఓడించాలి

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మతోన్మాద బిజెపిని ఓడించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్ రెడ్డి ఓటర్లకు పిలుపునిచ్చారు. గురువారం సూర్యాపేట పట్టణంలోని ఎంవిఎన్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మతోన్మాద బిజెపిని ఓడించేందుకు లౌకిక పార్టీలతో అవగాహన చేసుకొని ముందుకు వెళ్తామన్నారు. ఈ సమావేశంలో కొలిశెట్టి యాదగిరిరావు, మట్టిపెల్లి సైదులు, చెరుకు ఏకలక్ష్మి పాల్గొన్నారు.

# మొదలైన నామినేషన్ ప్రక్రియ

**ప్రజాపక్షం/మునుగోడు:** మండలంలో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు ఈనెల 27 నుండి 29 వరకు నామినేషన్లు వేసేందుకు అధికారులు మండల వ్యాప్తంగా నామినేషన్‌లు సెంటర్లను ఏర్పాటు చేసింది. గురువారం మండల వ్యాప్తంగా 28 గ్రామ పంచాయతీల సర్పంచ్ పోటీ కోసం 21 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయగా మండల వ్యాప్తంగా ఉన్న 2004 గ్రామ వార్డు మెంబర్ల పోటీ కోసం మొత్తంగా 11 నామినేషన్లు దాఖలు అయ్యాయి. పులిపలుపుల నామినేషన్ సెంటర్లు సర్పంచ్ వార్డ్ మెంబర్ల నామినేషన్ల వేసేందుకు దాదాపు 20 మంది అభ్యర్థులు సాయంత్రం ఐదున్నర దాటిన తర్వాత క్యూలైన్లో ఉన్నారు. సర్పంచ్,వార్డు మెంబర్లు పోటీ చేసే అభ్యర్థులు తప్పనిసరిగా కొత్త బ్యాంకు అకౌంటు తీయాలని నిబంధన



ఉండడంతో నామినేషన్ వేసే అభ్యర్థులు నూతన బ్యాంకు అకౌంట్ తీసేందుకు నాన్న ఇబ్బందులు పడ్డారు.నేడు శుక్రవారం మండల వ్యాప్తంగా అధికంగా నామినేషన్లు వేసేందుకు అభ్యర్థులు ఉన్నట్లు సమాచారం.

# క్రిస్టియన్‌లకు ఎస్‌సి కుల ధృవీకరణ పత్రం ఇవ్వొద్దు



**ప్రజాపక్షం/మర్రిగూడ:** క్రిస్టియన్‌లకు అయిన ఎస్‌సిలకు ఎస్‌సి కుల ధ్రువీకరణ పత్రం ఇవ్వద్దని బిజెపి మండల అధ్యక్షులు పొత్లావత్ రాజేందర్ నాయక్ గురువారం తాహసిల్దార్ జక్కర్తి శ్రీనివాసులుకు వినతి పత్రాన్ని అందజేశారు. మండలంలోని వివిధ గ్రామాల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎస్‌సి రిజర్వేషన్ స్థానాల్లో పోటీ చేయు అభ్యర్థులు కన్వర్ట్ క్రిస్టియన్స్ కూడా ఎస్‌సిలు గానే చలామణి అవుతున్నారు. వీరి వల్లన నిజమైన ఎస్‌సి లకు రావాల్సిన రిజర్వేషన్‌లు పొందలేక పోతున్నారు. దీనివలన ఎస్‌సిలు ప్రజాప్రతినిధులుగా ఎన్నిక కాలేక పోతున్నారు. క్రిస్టియన్ అభ్యర్థులు ఎస్‌సి రిజర్వేషన్ స్థానాలలో పోటీచేస్తున్నట్లయితే వారికి బిసిసి కుల ధ్రువీకరణ పత్రం జారీ చేయాలని ఒకవేళ తప్పుడు ధ్రువీకరణ పత్రంతో ఎన్నికల్లోపోటీచేసి గెలుపొందిన స్థానాలపై న్యాయస్థానన్ని ఆశ్రయించనున్నట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు నారోజు కుమారస్వామి,పంగ యాదయ్య,అమాంచాల దామోదర్,పంగ రామస్వామి పాల్గొన్నారు.

## ఏకగ్రీవం దిశగా రావిగూడెం గ్రామపంచాయతీ

**ప్రజాపక్షం /మునుగోడు :** మండలంలోని రావిగూడం గ్రామపంచాయతీని ఏకగ్రీవ గ్రామపంచాయతీగా ఎన్నుకునేందుకు ఆగ్రామంలోని వివిధ రాజకీయ పార్టీల నాయకులు గురువారం గ్రామంలో ప్రత్యేకంగా సమావేశాన్ని ఏర్పాటు చేసుకొని గ్రామాన్ని మరింత అభివృద్ధి పరచుకునేందుకు సర్పంచ్ గా పోటీ చేసే అభ్యర్థులతో మాట్లాడుకున్నట్లు సమాచారం. గ్రామానికి చెందిన ఒక వ్యక్తి గ్రామ అభివృద్ధి కోసం భారీ మొత్తంలో నజరానా ప్రకటించడంతో గ్రామపంచాయతీ ఏకగ్రీవం చేసేందుకు గ్రామ పెద్దలు శుక్రవారం లేద శనివారం ఏకగ్రీవం చేసేఆలోచనలు ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం.

## 30న టిఎస్ యుటిఎఫ్ జిల్లా సభ

**ప్రజాపక్షం/వేములపల్లి:** ఈనెల 30న జరిగే టీఎస్ యుటిఎఫ్ జిల్లా సభను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా వివోటి టి.కన్వీనర్ దాసరి ప్రభాకర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జెడ్‌పిహెచ్‌ఎస్‌లో ఈనెల 30న తిప్పర్తిలో జరిగే యుటిఎఫ్ జిల్లా సభ గోడపత్రిక, కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ ఉపాధ్యాయ,విద్యా రంగ సమస్యలపై యుటిఎఫ్ నిరంతరం పోరాటాలు చేస్తుందన్నారు. ప్రతి ఒక్కరు హాజరై సభను విజయవంతం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బైరం బాలరాజు,కార్యదర్శి ఎం రమాదేవి,ఎం సుమన్,బి రమేష్,రమణారెడ్డి యాదమ్మ,ఫిర్దోస్ తదితరులు పాల్గొన్నారు.






## ఆసుపత్రి సిబ్బంది చేయూత

**ప్రజాపక్షం/నందికొండ:** నాగార్జునసాగర్ లోని కమలా నెహ్రూ ఏరియా ఆసుపత్రిలో పేషంట్ కేర్ గా విధులు నిర్వహిస్తున్న సతీష్ ఇటీవ ల అనారోగ్యంతో మృతి చెందడంతో వారి కుటుంబానికి ఆసుపత్రి సిబ్బంది తమ వంతు ఆర్థిక సహాయాన్ని అందించారు.మృతుడు సతీష్ కుమార్తె పేరు మీద రూ.50 వేలు,కుమారుని పేరుమీద రూ.15వేల మొత్తం 65 వేల రూపాయలను పోస్ట్ ఆఫీస్ లో ఫిక్స్ డిపాజిట్ చేసి సతీష్ భార్యకు అందించి వారి దాతృత్వాన్ని చాటారు అందజేశారు. కష్ట సమయాల్లో బాధితురాలికి అండగా నిలిచిన ఆసుపత్రి సిబ్బందిని పలువురు అభినందించారు.

## నిరంజన్ అలికి సన్మానం

**ప్రజాపక్షం/దేవరకొండ;** దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్‌విటి ఆధ్వర్యంలో ఎలక్ట్రిసిటి డిపార్ట్‌మెంట్ నుండి ఐఎన్‌టియూసి 327 జిల్లా సెక్రటరీగా నూతనంగా ఎన్నిక కాబడిన ఎండి. నిరంజన్ అలిని సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో సురేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ ముత్తయ్య, రాజేశ్వరరావు, రమణారెడ్డి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.





## ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఒలంపియాడ్

**ప్రజాపక్షం/తుంగతుర్తి :** ఇంగ్లీష్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇంగ్లీష్ ఒలంపియాడును, ఎడికిష్టను తుంగతుర్తి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల కన్వీనర్ ఎల్లబోయిన కృష్ణవేణి ఆధ్వర్యంలో వివిధ పాఠశాలల విద్యార్థులకు గురువారం పరీక్ష నిర్వహించారు. ఈ మేరకు ఆంగ్లంలోని గ్రామర్, ప్యాసేజీలపై 50 మార్కులకు పరీక్ష నిర్వహించగా విద్యార్థులు వి గోపిచంద్, మగ్దూం, భవిష్య, అర్చన మంచి మార్కులు సాధించారని వీరిని జిల్లాస్థాయికి ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంగ్ల ఉపాధ్యాయులు యం సురేందర్, యాకన్న, తిరుమల్‌రెడ్డి, రవికుమార్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## సత్యనారాయణ స్వామి విగ్రహ ప్రతిష్ఠ



**ప్రజాపక్షం/నార్కట్ పల్లి:** మండల కేంద్రంలోని హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో సత్యనారాయణ స్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం అత్యంత వైభవం నిర్వహించారు.గురువారం ఆలయ చైర్మన్ బెల్లి వెంకటేశ్వర్లు గురుస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం అనంతరం సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించారు.

## అందరిపై ఆంజనేయస్వామి ఆశీస్సులు



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** శ్రీ ఆంజనేయస్వామి ఆశీస్సులు భక్తజనులందరిపై ఉండాలని ఆంజనేయ గురుస్వామి భత్తుల పరమేష్ స్వామి అన్నారు. ఆంజనేస్వామి దీక్ష తీసుకున్న స్వాములకు గురువారం మండల కేంద్రానికి చెందిన సముద్రాల కిరణ్ విజయ దంపతులు స్థానిక శ్రీసీతారామచంద్రమౌళీశ్వర అయ్యప్ప స్వామి దేవాలయంలో అన్నప్రసాద వితరణ చేశారు. అనంతరం ఆ పుణ్య దంపతులను ఆంజనేయస్వాములు ఆయురారోగ్యాలు, అష్టఐశ్వర్యాలు కలగాలని ఆశీర్వదించి, సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయస్వాములు కొండల్, శ్రీను, నందు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థికసాయం అందజేత

**ప్రజాపక్షం/కోదాడ:** కోదాడ పట్టణ పండ్ల వాపారుస్తుల సంఘ సభ్యులకు గురువారం సంఘ అధ్యక్షులు ఎస్‌కె షమ్మీ మూగ్గురుకు 15వేల ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సభ్యులు ఐక్యతగా ముందుకు సాగాలని, సంఘ సమస్యల పరిష్కారానికి తానుముందుట పరిష్కరించేందుకు పాటుపడతానన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఇస్మాయిల్, కోశాధికారి సుభాని, నరసింహారావు, సలీం, సైదా, ఎల్లమ్మ పాల్గొన్నారు.

# పోటు ప్రసాద్ ఆశయాలను సాధించాలి



ప్రజాపక్షం/పాల్వంచ : తుదిశ్వాస వరకు పార్టీ విస్తరణకు కృషి చేసి, పేద వర్గాలను పోరాటాల వైపు నడిపించిన పోటు ప్రసాద్ ఆశయ సాధ కోసం పాటుపడాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వ నాథం పిలుపునిచ్చారు. సిపిఐ రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యులు, ఖమ్మం జిల్లా మాజీ కార్యదర్శి పోటు ప్రసాద్ ప్రథమ వర్ధంతి వేడుకలను సిపిఐ కార్యాలయం చంద్రా రాజేశ్వరరావు భవన్‌లో గురువారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థి నాయ కుడిగా, కార్మిక సంఘం నేతగా పేద ప్రజలను మమేకం చేసి పోరాటా లవైపు నడిపించిన వ్యక్తి పోటు ప్రసాద్ అని ఆయన సేవలను కొనియా డారు. తుశ్వాస వరకు పార్టీ కోసం, ప్రజల కోసం పనిచేసిన నేతల త్యాగాలను, సేవలను నేటి తరం ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. పేదవర్గాల సమస్యలపై పోరాడాలని పిలుపునిచ్చారు. స్వార్థ ప్రయోజనాల కోసం జెండాలు, అజెండాలు మారుస్తూ రాజకీ యాలను కలుషితం చేస్తూన్న ప్రస్తుత తరుణంలో అందుకు భిన్నంగా నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి కడదాకా ఒకే జెండా ఎర్రజెండాతో మమేకమైన నికార్సయిన కమ్యూనిస్టు అలుపెరగని పోరాటయోధుడు పోటు ప్రసాద్ అన్నారు. ప్రసాద్ మృతి కమ్యూనిస్టు పార్టీకి తీరని లోట న్నారు. ప్రసాద్ ఆశయాలను సాధించిన నాడే ఆయనకు నిజమైన నివాళి అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతీ కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీసంశెట్టి పూర్ణచందర్‌రావు, ఉప్పుశెట్టి రాహుల్, జిల్లా సమితి సభ్యులు అన్నారపు వెంకటేశ్వర్లు, వరక అజీత్, నాయకులు డి. చెన్నయ్య, వైవిస్ గిరి, అనుముల సాయి, దామిరెడ్డి క్రాంతి, ఇరుకు రామారావు, సంజీవరావు, రామాచారి, ఆది నారాయణ, అశోక్, రామారావు, కోమటి శ్రీను, అల్లి వెంకటేశ్వర్లు, సత్యనారాయన, లాల్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక కోలాహలం..!

**- తొలిరోజు నామినేషన్ల హడావిడి**
**- సర్పంచ్-82, వార్డు మెంబర్స్‌గా 87 దాఖలు**





ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం : జిల్లాలో స్థానిక ఎన్నికల కోలాహలం మొదలైంది. మూడు విడతల్లో జరగనున్న ఈ ఎన్నికలకు తొలి విడతలో భాగంగా గురువారం మంచి రోజు కావడంతో ప్రధాన పార్టీలు బలపరిచిన అభ్యర్థులు వారివారి నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. జిల్లాలో ఏర్పాటు చేసిన నామినేషన్ పత్రాల స్వీకరణ కేంద్రాల వద్ద అభ్యర్థులు పోటీలు పడీ మరీ మందీ మర్బాలంతో చేరుకుని నామినేషన్లు వేశారు. జిల్లా వ్యాప్తంగా తొలివిడతలోని ఎనిమిది మండలాల పరిధిలో 159 సర్పంచ్ స్థానాలకు గానూ 82 మంది నామినేషన్ పత్రాలు సమర్పించారు. అదే విధంగా 1436 వార్డు మెంబర్ స్థానాలకు గానూ 87 మంది వారివారి నామినేషన్ పత్రాలు సమర్పించారు. నామినేషన్లు వేసేందుకు ఈనెల 29వ తేది సాయంత్రం 5 గం.ల వరకు సమయం ఉండటంతో భారీగా నామినేషన్ పత్రాలు దాఖలయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా నామినేషన్ సమయంలో ఆయా అభ్యర్థులను బలపరుస్తున్న రాజకీయ పార్టీలు సందడి చేశాయి. ఇక గెలుపు తమదే అన్న రీతిలో వారి తీరు సాగింది.

# బాల్య వివాహాలను నిర్మూలించాలి




ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : జిల్లాలో ఒక్క బాల్య వివాహం కూడా జరగకుండా నిర్మూలించాలని జిల్లా బాలల సంక్షేమ కమిటీ ఛైర్‌పర్సన్ గుంటుపల్లి భారతిరాణి పిలుపు నిచ్చారు. జాతీయ బాల్య వివాహ వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్‌మెంట్ (ఎయిడ్) సంస్థ, జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గురువారం గాంధీచౌక్‌లోని బాలికల జూనియర్ కళాశాలలో 100 రోజుల బాల్య వివాహ నిరోధక కార్యాచరణ ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన భారతి రాణి మాట్లాడుతూ బాల్య వివాహల నిర్మూలన అనేది ప్రజల భాగస్వామ్యంతో జరుగుతుందన్నారు. బాలికలకు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆ తర్వాతే వివాహం గురించి ఆలోచించాలని తెలిపారు. జిల్లా సంక్షేమ అధికారి వెల్పుల విజేత మాట్లాడుతూ బాల్య వివాహల నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. బేటి బచావో బేటి పడావో కార్యక్రమం ద్వారా ఆడపిల్లల యొక్క విద్య, ఆరోగ్యం, ఉపాధి అవకాశాల పట్ల నిరంతర అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. బాలల సమస్యల పరిష్కారానికి చైల్డ్ హెల్ప్ లైన్ 1098కు కాల్ చేసి తెలపాలన్నా రు. జిల్లా విద్యాశాఖాధికారి చైతన్య జైని మాట్లాడుతూ ఆడ పిల్లలు కౌమర దశలో వచ్చే మార్పుల పట్ల ఆందోళన చెందకుండా ఉండాలన్నారు. జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవి బాబు మాట్లాడుతూ బాల బాలికలు మత్తు పదార్థాలు, సామాజిక మాధ్యమాలు, చరవాణి వినియోగం పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎయిడ్ సంస్థ డైరెక్టర్ వాణి హరి ప్రసాదరావు మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా మూడేళ్లుగా బాల్య వివాహల నిర్మూలనపై, లైంగిక దాడులపై , బాల కార్మిక వ్యవస్థ, బాలల అక్రమ రవాణాపై క్షేత్ర స్థాయిలో అవగాహన కార్యక్రమాలు, శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. జిల్లా స్థాయిలో నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. రంగవల్లుల పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. బాల్య వివాహల నిర్మూలనకు సంబంధించి ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో షీ టీం ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, సైబర్ సెల్ బాధ్యులు ప్రసాద్, కళాశాల ప్రిన్సిపాల్ అనిల్‌కుమార్, డా|| బిందుశ్రీ, శారద, దుర్గ, సుబ్రహ్మణ్యం, ఉమెన్ హబ్ బాధ్యులు సమ్రీన్, నరేష్, భాస్కర్, రాందాస్, రవీందర్, రవిచంద్ర, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

# నన్ను గెలిపిస్తే ఐదేళ్ల పాటు గ్రామాభివృద్ధి : రావెళ్ల



ప్రజాపక్షం/నేలకొండపల్లి : తనను సర్పంచ్ గా గెలిపిస్తే... వీరన్న స్వామి దేవాలయం కు ఎకరం పొలం విరాళంగా ఇస్తానని మోటాపురం సొసైటీ మాజీ డైరెక్టర్ రావెళ్ల కృష్ణారావు పేర్కొన్నారు. బుధవారం తన మేనిఫెస్టో ను విడుదల చేశారు. తనను గెలిపిస్తే ఐదేళ్ల పాటు ఊరందరి ఇంటి, నీటి పన్నులు తానే చెల్లిస్తానని అన్నారు. ప్రతీ నెలా ఉచిత వైద్య శిబిరాలు, ఉచిత మందులు, గ్రామం లో ఉన్న ప్రతి దేవాలయం కు రూ.50 వేల ను. ఉత్సవాల కోసం అందిస్తానని అన్నారు. పాఠశాల విద్యార్థులకు పోటీల కు బహుమతులు అందిస్తానన్నారు. బాగా చదివే విద్యార్థులకు సైకిళ్లు ఉచితంగా అందిస్తామన్నారు. పండుగలకు ముగ్గుల పోటీలుఅందించనున్నట్లు పేర్కొన్నారు. అయ్యప్ప మాలధారణ భక్తులకు నిత్య అన్నదానం, ప్రతీ దసరా కు 100 మందికి వస్త్రలు పంపిణీ, 10 మంది పేద మహిళలకు కుట్టు మిషన్ ఉచితంగా అందిస్తానని అన్నారు. సొంత ఖర్చులతో వాటర్ ప్లాంట్ ద్వారా ఇంటింటికి ఉచిత మినరల్ వాటర్ సరఫరా చేస్తానని అన్నారు. పెళ్లిలు, జాతరలకు అవసరమైన డీజే; మైక్ లను అందిస్తామని అన్నారు. అదే విధంగా మరణించిన వారికి ఫ్రీజర్‌ను ఉచితంగా అందిస్తామన్నారు. స్మశానానికి వైకుంఠ రథం ఏర్పాటు చేస్తానన్నారు. పేద కుటుంబాలలో ఆడపిల్ల వివాహానికి చీర, సారె కానుక..వికలాంగులకు ఉచిత ట్రై సైకిళ్లు అందించనున్నట్లు తెలిపారు. తమను సర్పంచ్ గా గెలిపిస్తే మేనిఫెస్టో ను అమలు చేస్తానని మేనిఫెస్టో ను సోషల్ మీడియా లో వైరల్ కావటంతో చర్చంశనీయంగా మారింది.

# గుర్తుతెలియని మృతదేహం లభ్యం

ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ : 40 నుంచి 50 సంవత్సరాల వయస్సు గల గుర్తుతెలియని వ్యక్తి రామన్నపేట చిట్యాల రైల్వే స్టేషన్ల మ ధ్య ఒక గుర్తు తెలియని రన్నింగ్ రైల్లో ప్రయాణిస్తూ ప్రమాదవశాత్తు జారీ కిందపడి చనిపోయడని నల్లగొండ రైల్వే పోలీస్ స్టేషన్ ఎస్ఐ బొడిగె రామకృష్ణ తెలిపారు.గురువారం ఒక గుర్తు తెలియని మృతదేహాన్ని రైల్వే పోలీసులు కనుగొనడం జరిగిందని తెలిపారు. మృతదేహం కుళ్ళిపోయిన స్థితిలో ఉన్నదని మృతుడు 5.5 ఎత్తు,గుండ్రటి ముఖం నలుపు రంగు,బట్టతల,తెల్ల గడ్డం వైట్ కలర్ షర్ట్,స్వచ్ఛభారత్ అని ఇంగ్లీషులో రాసి ఉన్న ఆప్‌వైట్ టి షర్ట్ ,కాళ్లకు శాండిల్స్ ధరించాడని పేర్కొన్నారు. మృతుని వద్ద ఎలాంటి ఆధారాలు లభించలేదు.దీనిపైన నల్లగొండ రైల్వే స్టేషన్ స్టేషన్ సూపరిండెంట్ నవీన్ కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారని తెలిపారు. మృతుని గురించి ఏమైనా సమాచారం తెలిస్తే ప్రభుత్వ రైల్వే పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఫోన్ నెంబర్:8712658595 కు సమాచారం ఇవ్వగలరని కోరారు.

# విజ్ఞానానికి తొలిమెట్టు సైన్స్ ఫెయిర్

ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం : శాస్త్ర సాంకేతిక రంగాల్లో అభివృద్ధికి బాల విద్యా విజ్ఞానానికి సైన్స్ ఫెయిర్ వేదికలు తొలిమెట్టు అని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. జిల్లా కేంద్రంలోని స్థానిక సెయిం ట్ మేరీస్ స్కూల్లో 53వ జాతీయ సైన్స్ ఫెయిర్ ముగింపు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యాతిథిగా హాజరైన ఆయన మాట్లాడారు. విద్యార్థులు సైన్స్ పట్ల ఆసక్తి పెంచుకోవాలన్నారు. సైన్స్ ఫెయిర్ ద్వారా అవగాహన చేసుకున్న అంశాలపై నిత్యం మననం చేసుకుంటే భవిష్యత్‌లో ఉపయోగపడతాయని చెప్పారు. శాస్త్రవేత్తల కృషి పట్టుదల వల్ల నేడు దేశంలో శాస్త్ర సాంకేతికంగా ముందుకు సాగుతుందన్నారు. ప్రతీ విద్యార్థి మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలామ్ జీవితాన్ని చదవాలని చెప్పారు. అనంతరం జిల్లా విద్యాధికారి బి నాగలక్ష్మీ మాట్లాడుతూ విద్యార్థుల జ్ఞాన సంపత్తిని పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పలు పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొనగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి అవార్డులను అందజేశారు. అదే విధంగా పర్యావరణ పరిరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై, అప్రమత్తంగా లేకుంటే జరిగే నష్టాలపై నైనిక ఇచ్చిన సందేశాన్ని కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు.

# సమాచార హక్కు చట్టంతో పారదర్శక పాలన

ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం : సమాచార హక్కు చట్టంతో పారదర్శక పాలన సాధ్యమవుతుందని ఆ చట్టం కమీషనర్ బోరెడ్డి అయోధ్యా రెడ్డి అన్నారు. గురువారం సమాచార హక్కు చట్టంపై వచ్చిన అప్పీళ్లను పరిశీలించారు. అనంతరం ఐడిఓసిలో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం సబ్ కలెక్టర్ మ్రినాళ్ శ్రేష్ఠ, అదనపు కలెక్టర్ వేణుగోపాలరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయోధ్యారెడ్డి మాట్లాడుతూ సమాచారహక్కు చట్టం ప్రజాస్వామ్యానికి శక్తినిచ్చే కీలక సాధనం అన్నారు. చట్టం నిబంధనలపై ప్రతి అధికారికి పూర్తి అవగాహన ఉండాలన్నారు. ప్రజలు కోరిన సమాచారాన్ని అందించాలని, తద్వారా నమ్మకం కలుగుతుందన్నారు. అనంతరం భద్రాచలం సబ్ కలెక్టర్ మాట్లాడుతూ అందిన దరఖాస్తులకు సరైన సమయంలో సమాచారం అందించాలని సూచించారు. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు, పౌర సమాచార అధికారులు, సహాయ పౌర సమాచార అధికారులు పాల్గొన్నారు.

# మేడారం జాతరకు స్పెషల్ బస్సులు

**-ఆర్‌టిసి రీజినల్ మేనేజర్ సరిరామ్**

ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : తెలంగాణ రాష్ట్రంలో అతిపెద్దదైన సమ్మక్క సారలమ్మ జాతరకు వెళ్లు భక్తుల కొరకు ఖమ్మం నూతన బస్టాండ్ నుంచి ప్రతి ఆదివారం మేడారంకు ప్రత్యేక బస్సు సర్వీస్ నడపనున్నట్లు ఆర్టిసి రీజినల్ మేనేజర్ ఎ. సరిరామ్ గురువారం తెలిపారు. 2026 జనవరి 28 నుంచి 31 వరకు మేడారంలో సమ్మక్క సారలమ్మ జాతర జరగనుందని ముందస్తుగా టిజిఎస్ ఆర్టిసి ఖమ్మం డిపో నుంచి ప్రతి ఆదివారం ఎక్స్‌ప్రెస్ బస్సు ఖమ్మం నూతన బస్టాండ్ నుంచి బయలు దేరుతుందని ఆర్ఎం తెలిపారు. ఈనెల 30 నుంచి జనవరి 31 వరకు ప్రత్యేక బస్ సర్వీసు ఉంటుందని తెలిపారు. ఖమ్మం డిపో నుంచి ప్రతి ఆదివారం ఉదయం ఆరు గంటలకు బస్సు బయలు దేరుతుందని తిరిగి మేడారం నుండి సాయంత్రం 5.30కు బయలు దేరుతుందని తెలిపారు. ఖమ్మం నుంచి మేడారంకు ఛార్జీ పెద్దలకు రూ. 230, పిల్లలకు రూ.120, ఇల్లందు నుంచి మేడారంకు పెద్దలకు రూ. 170, పిల్లలకు రూ.90 ఉంటుందని ఆర్ఎం తెలిపారు. భక్తులు ఇట్టి సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆర్ఎం కోరారు.

# విద్యార్థులకు ఇంగ్లీష్ లిఖిత ఉపన్యాస పోటీలు

ప్రజాపక్షం/జూలూరుపాడు: జూలూరుపాడు హైస్కూల్ నందు ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయులు టి. లక్ష్మీ నరసయ్య అధ్యక్షతన ఇంగ్లీష్ భాష యొక్క పరిజ్ఞానాన్ని అభివృద్ధి పరచాలని ఉద్దేశంతో మండల స్థాయి ఇంగ్లీష్ టీచర్స్ అసోసియేషన్ వారు విద్యార్థిని విద్యార్థులకు లిఖిత, ఉపన్యాస పోటీలు గురువారం నిర్వహించారు. ఇంగ్లీష్ లిఖిత పోటీల్లో సీనియర్ విభాగంలో ప్రథమ స్థానం రోహిత, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాకర్ల జూనియర్, లిఖిత విభాగంలో నంద్రు విశ్వ సన్నిద్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జూలూరుపాడు, ఇంగ్లీష్ స్పీచ్ సీనియర్ విభాగంలో బి ప్రసన్న జడ్పీహెచ్ఎస్ పాపకొల్లు, జూనియర్ ఇంగ్లీష్ స్పీచ్ విభాగంలో ఎం బిందు శ్రీ జడ్పీహెచ్ఎస్ కాకర్ల మొదటి బహుమతి సాధించడం జరిగినది. మండల స్థాయిలో సీనియర్ మరియు జూనియర్ విభాగాలలో ప్రథమ స్థానం పొందిన విద్యార్థులు మాత్రమే జిల్లా స్థాయికి అర్హత సాధిస్తారు అని మండల ఇంగ్లీష్ భాష టీచర్స్ అసోసియేషన్ కన్వీనర్ కాల్వ రవికుమార్ ఎస్సే ఇంగ్లీష్, కో కన్వీనర్ నంద్రు గురుమూర్తి ఎస్సే ఇంగ్లీష్ వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాల నుండి ఇంగ్లీష్ సబ్జెక్ట్ ని బోధిస్తున్నటువంటి ఉపాధ్యాయులు ఎస్.కె కాజా మియా, టి సాల్మన్ రాజ్, సీతారామరాజు, బి సునీత, డి శంకర్, భవాని, అదేవిధంగా స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు సీనియర్ సహా ఉపాధ్యాయులు రామిశెట్టి శ్రీనివాసరావు నిమ్మగడ్డ ఉమా, పి.ఉమామహేశ్వరి, వి శకుంతల, బోడ కృష్ణ, పి రామనాథం, జి వెంకటేశ్వర్లు, సర్దార్ పటేల్, బానోత్ అరుణ కుమారి పాల్గొన్నారు.